




www.suryaa.com cinema@suryaa.com


సినిమా ప్రత్యేక అనుబంధం

# సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

శుక్రవారం 27 అక్టోబర్ 2023

# విశ్వవినీలాన తెలుగు సినిమా



## లోపల పేజీల్లో...





సినిమాలకిదే పెద్ద డ్యామేజ్ (ఓటీటీ) ... 5వ పేజీలో



అప్పట్లో లిప్‌లాక్ (అలనాటిసిత్రాలు)
... 6వ పేజీలో





పెళ్ళయినా తగ్గేదేలే
... 7వ పేజీలో

క్వీన్‌ని వెంటాడుతున్న గతం
... 8వ పేజీలో



విశాల్ సినిమాలో డైరెక్టర్లు
... 9వ పేజీలో

# క్రిష్ 4పై లీకులిచ్చిన సాహో శ్రద్ధ



గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ నటించిన 'కోయి... మిల్ గయా' 23 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ చిత్రం థియేటర్లలో తిరిగి విడుదల కావడంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేవ్. వారంతా నోస్టాల్జిక్ ట్రిప్లో ఉన్నారు. హృతిక్ తన తండ్రి రాకేష్ రోషన్తో కలిసి ఇంట ర్వ్యూలలో తన జ్ఞాపకాలను పంచుకున్నారు. అంతేకాదు గతంలో తండ్రి కొడుకులు ఇరువురు పలు సందర్భాల్లో క్రిష్ 4 గురించి ప్రస్థావిం చారు. ఇప్పుడు మరోసారి క్రిష్ 4 లాంచ్ డేట్ కోసం అభిమానులు ఆసక్తికరంగా వేచి చూస్తు న్నారు. అయితే తండ్రీకొడుకుల ద్వయం నుండి దీని గురించి పెద్దగా అప్డేట్ రాలేదు! అయితే క్రిష్ ఫ్రాంచైజీ అభిమానులకు ఇంతలోనే శుభవార్త అందింది. అందాల కథానాయిక శ్రద్ధా కపూర్ కొన్ని క్రిప్టిక్ సెల్ఫీలను షేర్ చేసింది. ఈ ఫోటోలు రిలీజ్ చేయడమే గాక.."జాదూ లాంటి ధూప్ కావాలి" అని రాసింది. శ్రద్ధా పోస్ట్కు హృతిక్ రోషన్ వెంటనే వ్యాఖ్యానించాడు. "అతడు వస్తున్నాడు.. అత డితో చెబుతాను" అని వ్యాఖ్యానించాడు. దీనికి శ్రద్ధా ఎంతో ఉద్వేగంతో స్పందిస్తూ "అసలు ??? ఎప్పుడు ఎక్కడ చెప్పాలో చెప్పు" అని అడిగాడు. అభిమానులందరూ ఈ ఇద్దరి నడుమా పరాచికం చూసిన తర్వాత తమ ఉత్సాహాన్ని ఆపుకోలేకపోయారు. ఒక అభిమాని ఇలా ఊహించాడు. శ్రద్ధాకపూర్ క్యా బాత్ హై మామ్ !! క్రిష్ 4 లో నటిస్తున్నారా? అని అడిగారు. చాలా మంది నెటిజనులు శ్రద్ధా -హృతిక్ జంటగా కలిసి ఒక చిత్రంలో చూడాలనుకుంటున్నామని తెలిపారు. కొందరైతే క్రిష్ 4లోనే ఈ జంటను చూడాలని ఆసక్తిని కనబరిచారు. అసలు క్రిష్ 4లో శ్రద్ధా భాగమేనా అనేది ఊహించలేనిది. ఇప్పటివరకూ ఈ ఫ్రాంఛైజీతో శ్రద్ధాకు ఎలాంటి సంబంధం లేదు. ప్రియాంక చోప్రా, కంగన లాంటి మేటి కథానాయికలు క్రిష్ ఫ్రాంఛైజీలో నటించారు. ప్రస్తుతానికి హృతిక్ 'ఫైటర్'లో నటిస్తున్నాడు. ఇది జనవరి 2024లో విడుదల కానుంది. హృతిక్ ఇటీవలే తన పరివర్తన్ పోస్ట్తో అందరిలో స్ఫూర్తిని నింపాడు.

# కిమ్ కర్దాషియాన్ ఇండియా వెర్షన్ ఇదిగో





బోల్డ్ డిజైనర్ లుక్ అయినా .. సాంప్రదాయ చీర అయినా మలైకా అరోరా ఒదిగిపోయే తీరు వేరు. పర్ఫెక్ట్ ఫ్యాషనిస్టాగా నేటి తారానికి మలైకా గోల్స్ సెట్ చేస్తుంద నడంలో సందేహం లేదు. వేషధారణ ఏదైనా తన రూపాన్ని పరి పూర్ణంగా ఆవి ష్కరించు కోవడంలో మల్లా నిజ మైన ఫ్యాషనిస్టా. ముఖ్యంగా మలైకా బోల్డ్ అండ్ డేరింగ్ ఫ్యాషన్ ఎంపికల గురించి ఎప్పుడూ అభిమానుల్లో చర్చ సాగుతూనే ఉంటుంది. ఇంతకు ముందు మలైకా బికినీ ఫెస్టివల్ గురించి చర్చ సాగింది. ఇప్పుడు మరో డిఫరెంట్ గెటప్తో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టింది. మున్ని బద్నామ్ హుయ్... అంటూ యూత్ మరోసారి చెలరేగి పోతున్నారు. ఈసారి క్లాసీ షీర్ గౌను ధరించి రెడ్ కార్పెట్పై పోజులిచ్చిన మలైకా హెడ్ టర్నర్ గా మారింది. షీర్ బ్లూ గౌన్ తన ఫ్యాషన్ గేమ్ను అభిమానులు అదే పనిగా మెచ్చుకో వడం ఇక్కడ ట్విస్టు. నిజానికి మలైకా ప్రతిసారీ తన ఫ్యాషన్ సెన్స్ విష యంలో కొన్ని విమర్శల్ని ఎదుర్కొంటోంది. కానీ ఈసారి ఫ్యాషన్ ప్రియులు ఎవరూ స్పందించకపోవడం ఆశ్చర్యపరిచింది. చాలా తక్కువ మంది మాత్రం ట్రోల్ చేసారు. గురు వారం రాత్రి ముంబైలో జరిగిన ఈవెంట్లో మలైకా షో స్టాపర్గా నిలవడానికి ప్రత్యేక కారణాలు న్నాయి. గొలుసులు రింగులు వంటి అలంకారాలతో డిజైన్ చేసిన అంచులతో సరికొత్త డిజైనర్ వేర్ ఎంతో ఆకర్షించాయి. వన్-షోల్డర్, హాల్టర్-నెక్-స్టైల్ స్లీవ్లను కలిగి ఉన్న దుస్తులలో అల్ట్రా స్టైలిష్గా కనిపించింది. మలైకా చేతిలో పింక్ బ్యాండ్ కూడా ఉంది. అయితే మలైకా కొత్త లుక్ కొందరికి మాత్రం నచ్చలేదు. ఈ దుస్తులపై ఒక సెక్షన్ నుంచి భారీ విమర్శలను ఎదుర్కొంది. దుస్తులను అసభ్య కరంగా చూపించారంటూ చాలా మంది ఆమెను ట్రోల్ చేశారు. ఒకరు, 'ఉర్ఫీ కో టక్కర్' అని వ్యాఖ్యానించగా, మరొకరు "చలో మన ఫిగర్ అచీ హై కానీ యే ఐసే కప్డే పహేనే అచా హై ఆప్ ఫుల్ కప్డే మే భీ అచే హై లగోగే" అని వ్యాఖ్యానించారు.

# శిల్పా శెట్టి భర్త రాజ్ కుంద్రా సంచలన ప్రకటన



పోర్నోగ్రఫీ కేసులో నిందితుడిగా ఉన్న నటి శిల్పా శెట్టి భర్త రాజ్కుంద్రా తాజాగా సంచలన ప్రకటన చేశాడు. శిల్పాశెట్టి, తాను విడిపోయామని ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టాడు. రాజ్ కుంద్ర నటించిన యూటీ 69 మూవీ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో ఆయన పెట్టిన పోస్ట్ ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఈ పోస్ట్ పై నెటిజన్లు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

పోర్నోగ్రఫీ కేసులో గతేడాది నవంబర్లో అరెస్టు తరువాత రాజ్కుంద్రపై విడుదలైన విషయం తెలిసిందే. నాటి నుంచి అతడు మాస్కు పెట్టుకునే మీడియా ముందుకు రావడం మొదలెట్టాడు. అయితే, త్వరలో తన సినిమా విడుదల అవుతున్న నేపథ్యంలో బుధవారమే రాజ్ కుంద్రా ఈ ధోరణికి స్వస్తి పలికాడు. మాస్కు లేకుండా తొలిసారి మీడియా ముందుకు వచ్చి అందరినీ ఆశ్చర్యపరి చాడు. కాగా, రాజ్ కుంద్రా జీవితంలోని కాంట్ర వర్సీలే నేపథ్యంగా రూపొందిన యూటీ 69 మూవీ నవంబర్ 3న విడుదల కానుంది.

# ఐదు వారాల్లోనే సిక్స్ ప్యాక్

ఫిట్నెస్కు పర్యాయపదంగా ఉండే కండల వీరుడు హృతిక్ రోషన్ కూడా అప్పుడప్పుడూ ఆటవిడుపుగా కసరత్తులను పక్కనబెడుతుంటాడు. మళ్లీ షూటింగ్ మొదలయ్యే నాటికి మును పటి హృతిక్ లా మారిపోతాడు. అయితే, ఈ సారి కేవలం ఐదు వారాల్లోనే ఆయన పోయిన సిక్స్ ప్యాక్ను సొంతం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారాయి.

ఆగస్టు 31న కాస్తంత పొట్టతో బొద్దుగా కనిపించిన హృతిక్ అక్టోబర్ 7 కల్లా సిక్స్ ప్యాక్ తెచ్చుకున్నాడు. ఈ ప్రయాణాన్ని సంక్షిప్తంగా వివరిస్తూ నెట్టింట ఆయన పెట్టిన పోస్ట్ వైరల్గా మారింది.

**ఐదు వారాలు..**

ప్రారంభం నుంచి ముగింపు వరకూ..

సెలవుల తరువాత.. షూటింగ్ తరువాత..

మిషన్ పూర్తి చేశా..

ఈ మిషన్లో మోకాళ్లు, భుజాలు, వెన్ను మెదడు అన్నీ సహకరించాయి. ఇప్పుడు కాస్త రెస్ట్ తీసుకుని కోలుకుని, కొత్త సమతౌల్యం సాధించాల్సిన సమయం వచ్చింది.

ఈ జర్నీలో అత్యంత కష్టమైన పని.. ఫ్రెండ్స్, బంధువులు, పార్టీలకు నో చెప్పడం

రాత్రి 9 కల్లా నిద్రకు ఉపక్రమించడం కూడా ఓ మోస్తరు ఇబ్బందే.

క్రిస్ గెథిన్ లాంటి మెంటార్ దొరకడం నిజంగా అద్భుతం. ఆయన అనుభవం, నైపుణ్యాలు ఎంతో ఉపయోగపడ్డాయి.



ఇక స్వప్నిల్ హజారే లేకుండా ఇదంతా సాధ్యమయ్యేదే కాదు. నా టీంకి కూడా ధన్యవాదాలు. వారు వెన్నంటి ఉండటంతోనే అనుకున్నది సాధించా అంటూ హృతిక్ ఇన్స్టాలో ఓ ట్వీట్ చేశాడు.

సినిమాలోని తన క్యారెక్టర్ అవసరాలకు తగ్గట్టు శారీరక దారుఢ్యాన్ని మార్చుకుంటానని హృతిక్ చెప్పుకొచ్చాడు. తన సెల్ఫ్ వర్త్ తన రూపురేఖలపై ఆధారపడి ఉండదని కూడా స్పష్టం చేశాడు.
















దీపావళి

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



నేహా మాలిక్

# విశ్వ వినీలాన తెలుగు సినిమా

***ఆస్కార్ గట్టు మీద ఆర్ఆర్ఆర్ పాట***

***జాతీయ అవార్డుల్లో రైజింగ్ పుష్ప***

***ఆట, పాటకు దక్కిన పురస్కారం***

***ఏండ్ల కోరిక కండ్ల ముందుకు..!***

కొమురం భీం సినిమాలో ఒక డైలాగ్. ఇంకా ఎన్నాళ్లీ నక్కల వేట.. కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొట్టాలి.. అన్నట్లుగా ప్రపంచ సినీ అవార్డుల కుంభస్థలం లాంటి ఆస్కార్ వేదికపై నాటు నాటు సత్తా చాటింది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో పోటీపడిన అప్లాజ్ (టెల్ ఇట్ లైక్ ఏ ఉమెన్), లిఫ్ట్ మి అప్ (బ్లాక్ పాంథర్: వకాండా ఫెరవర్), దిస్ ఈజ్ ఎ లైఫ్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్), హోల్డ్ మై హ్యాండ్ (టాప్గన్ మావెరిక్) పాటలను అధిగమించి నాటు నాటు ఆస్కార్ను కైవసం చేసుకుంది. డు యూ నో నాటు అంటూ ఆస్కార్ వేదికపై నాటు నాటు పాటను పరిచయం చేస్తూ అగ్ర కథానాయిక దీపికా పడుకోన్ చెప్పిన మాటలతో డాల్బీ థియేటర్ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. పాటల పూదోటలో తెలుగు పసందు నాటు తిండిని విశ్వ సినీ లోకానికి పరిమితం చేసింది. ఇక, విభిన్న కథనంతో తెరకెక్కిన పుష్ప.. ది రైజింగ్ చిత్రం కూడా జాతీయ వేదికపై పీఠమేసుకున్నది. దీంతో విశ్వ సినీ వేదికపై తెలుగు సినిమాకు, తెలుగు పాటకు పట్టాభిషేకం జరిగింది. జాతీయ స్థాయిలో తెలుగు పాట.. ధూంధాం ఆట రక్తి కట్టించింది.

పోతురాజులా వీరంగం అడిన పాటను ఆస్కార్ అక్కున చేర్చుకుంటే.. జాతీయ అవార్డుల్లో పుష్ప దూసుకుపోయింది. ఇక, ఉప్పెన, కొండ పొలం కూడా ఈసారి జాతీయ అవార్డులు దక్కించుకున్నాయి. ప్రధానంగా కాలు.. కాలు.. పదం పదం కలిపి దద్దరిల్చిన నాటు పాట విశ్వ వినీలాన చిందులు తొక్కింది. ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటు నాటు ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ పురస్కారాన్ని గెలుచుకొని భారతీయ సినిమాలో నవ చరితకు నాంది పలికింది.

## తెలుగు తేజం.. భారతీయ గౌరవం

ఏదో ఒక సినిమా.. అస్కార్ దగ్గరకు ఎప్పుడైనా వెళ్లదా.. అంటూ ఎదురు చూసిన తెలుగు సినీ ప్రేమికుడి కోరిక తీరింది. కోట్లాది భారతీయుల ఎన్నో ఏండ్ల ఎదురుచూపులు ఫలించాయి. తొలిసారి భారతీయ గీతం ఆస్కార్ యవనికపై జయకేతనాన్ని ఎగరేసింది. ఇదంతా భారతీయ సినిమాకిది నవోదయం.. వెలుగులకు నాంది ప్రస్థానంగా భావించారు. లాస్ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్ ప్రాంగణం తెలుగు పాటతో ఉగ్రూతలూగింది.





ట్రిపుల్ ఆర్ నాటు పాట సినిమాతో పాటు ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో భారతీయ డాక్యుమెంటరీ ది ఎలిఫెంట్ విష్పరర్స్ చిత్రానికి సైతం ఆస్కార్ వరించింది. ఈ ఏడాది రెండు పురస్కారాలతో ఆస్కార్ వేదికపై భారతీయ సినిమా సత్తా చాటింది. సైంటిఫిక్ థ్రిల్లర్‌గా రూపొందిన ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఎట్ వన్స్ చిత్రం ఉత్తమ చిత్రంతో పాటు మొత్తం ఏడు అవార్డులతో ఈ ఏడాది ఆస్కార్ పురస్కారాల్లో అగ్రస్థానంలో నిలిచింది. నాటు నాటు పాటకు స్వరకర్త కీరవాణి, గీత రచయిత చంద్రబోస్ ఆస్కార్ పురస్కారాన్ని స్వీకరించారు. వేదికపై గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ లైవ్ పర్ఫార్మెన్స్కు స్టాండింగ్ ఒవేషన్ దక్కింది.

## కీరవాణి రాగం.. రాహుల్, భైరవ గానం


విశ్వ సంచలనంగా వేదికనెక్కిన నాటు నాటు పాట అస్కార్ వేదికపై అందరినీ మంత్రముగ్ధం చేస్తూ స్టెప్పులు వేయించి, హుషారెత్తించింది. స్వాతంత్ర్య పోరాట విప్లవ కారులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ మధ్య స్నేహానుబంధాన్ని తెలియజెప్పేలా వచ్చిన ఈ పాటను భారతీయ సినిమా నుంచి తొలిసారి ఆస్కార్‌కు నామినేట్ అయిన గీతమిది అంటూ పాట గురించి దీపికా పడుకోన్ అక్కడి ఆహుతులకు వివరించింది. అనంతరం గాయకులు కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ లైవ్‌లో ఈ పాటను ఆలపించారు. ప్రముఖ



సంగీత దర్శకుడు కీరవాణి రూపొందించిన ఈ పాట డాల్బీ థియోటర్ ప్రాంగణంలో మోత మోగించింది. నాటు నాటు పాట అవార్డుతో రాజమౌళి ఆనందాన్ని అక్కడే.. ఆయన పక్కనే ఉన్న తన సతీమణి రమా రాజమౌళిని ఆప్యాయంగా హత్తుకోవడం అవార్డు ఆవశ్యకతను కండ్ల ముందు పెట్టింది. ఈ పాటకు కీరవాణి మాస్ బీట్కు చంద్రబోస్ అద్భుతమైన సాహిత్యం కూడా తోడైంది. తెలుగు.. తెలంగాణ యువకుడు రాహుల్ సిప్లిగంజ్, కీరవాణి కుమారుడు కాలభైరవ తమ గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. ప్రేమ్ రక్షిత్ ఈ పాటకు కొరియోగ్రఫీ



అందించారు. ఈ పాటను ఉక్రెయిన్లో అధ్యక్షుడి భవనం ముందు చిత్రీకరించారు. నాటు నాటు పాటలోని హుక్ స్టెప్కోసం దాదాపు 80పైగా వెరైటీలతో కూడిన స్టెప్పుల్ని కంపోజ్ చేశారు. ఈ పాట కోసం చేసిన డ్యాన్సులో ఇద్దరి మధ్య సింక్ కోసం చాలా శ్రమపడ్డారు. డ్యాన్సని సింక్ కోసమే రామ్చరణ్, ఎన్టీఆర్ 18 టేక్లు



తీసుకున్నారు. ఈ అవార్డు ప్రకటన తర్వాత నాటు నాటు పాట కోసం గీత రచయిత చంద్రబోస్ చేసిన కసరత్తు కూడా ప్రత్యేకతే. విశ్వ వేదికపై నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడం దేశానికి, తెలంగాణకు గర్వకారణం. విశ్వ సినీ యవనికపై తెలుగోడి సత్తా చాటారు.


తెలుగోడి సత్తా ఎంతలా అంటే.. ఆస్కార్ వేడుకలో నాటు నాటు పాటకు అవార్డు ప్రకటించగానే హాలీవుడ్ గాయని లేడీ గాగా స్టాండింగ్ ఒవేషన్తో ఛీర్స్ చెప్పింది. టాప్ గన్ చిత్రంలోని హోల్డ్ మై హ్యాండ్ పాటను ఆమె ఆస్కార్ వేదికపై లైవ్ పర్ఫార్మ్ చేసింది. తన పాట కూడా బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో పోటీలో ఉన్నప్పటికీ నాటు నాటు పాట తాలూకు ఆనందంలో లేడీ గాగా పాలుపంచుకున్నది. లేడీ గాగా నాటు నాటు పాటకు ఛీర్స్ చెబుతున్న వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే అత్యధికంగా వ్యూయ్స్ వచ్చాయి.

జాతీయ స్థాయిలో తెలుగు గంధం

3వ పేజీలో తరువాయి

రెండవ పేజీ తరువాయి

# 69th National Films Awards 2023 Telugu Winner



వచ్చే ఏడాది వేసవి తర్వాత సినిమాను ప్రారంభించాలని అనుకుంటున్నారట. 69 ఏళ్ల జాతీయ అవార్డుల చరిత్రలో ఓ తెలుగు నటుడు ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును ఓ తెలుగు హీరో కైవసం చేసుకున్నాడు. ఒకే సందర్భంలో ఇలా విశ్వ వినీలాన తెలుగు సినిమా మెరిసింది. పుష్ప చిత్రం జాతీయ పురస్కారాల్లో సత్తా చాటడానికి అనేక అంశాలు కలిసొచ్చాయి. ఇందుకు అల్లు అర్జున్ అభినయం ప్రధాన కారణంగా నిలవగా, ఈ సినిమా పాటలు, మేకింగ్ కూడా ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకుంది. పుష్ప చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తిరుగులేని ఆదరణ దక్కించుకుంది. ముఖ్యంగా హిందీ బెల్ట్లో ఈ సినిమా దుమ్మురేపింది. ఇక పాటలు దక్షిణాది అన్ని భాషల్లో సూపర్హిట్గా నిలిచాయి. ఉత్తరాదిన కూడా మాస్ ఆడియెన్స్కు చేరువయ్యాయి. సామీ సామీ ఏయ్ బిడ్డా ఊ అంటావా మావ దాక్కో దాక్కో ఇలా ప్రతీ పాట చార్ట్బస్టర్గా నిలిచింది. ఈ సినిమాలో పుష్పరాజ్ పాత్రలో అల్లు అర్జున్ మాస్ అప్పీల్ సెంటర్లలోని ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. కథాంశం ఏదైనా.. పుష్ప



మాత్రం జాతీయ రికార్డులను దక్కించుకున్నది.

ఒక్కటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 10 జాతీయ అవార్డుల్లో ఈసారి తెలుగు సినిమాలు తళక్కుమన్నాయి. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఐకాన్ స్టార్ **అల్లు అర్జున్ పుష్ప:** ది రైజ్ చిత్రానికి ఈ అవార్డును పొందాడు. తెలుగు సినీ పరిశ్రమ నుంచి జాతీయ ఉత్తమ నటుడి అవార్డు సాధించిన తొలి














యాక్టర్గా అల్లు అర్జున్ చరిత్ర సృష్టించాడు. పుష్ప: ది రైజ్ చిత్రానికి ఉత్తమ జాతీయ సంగీత దర్శకుడి (పాటలు)గా నేషనల్ అవార్డును దేవీ శ్రీ ప్రసాద్ గెలుచుకున్నాడు. ఉప్పెన సినిమా ఉత్తమ తెలుగు చిత్రంగా జాతీయ అవార్డు దక్కించుకుంది. కొండ పొలం సినిమాలో ధం ధం ధం అనే పాటకు గాను ప్రముఖ పాటల రచయిత చంద్రబోస్కు ఉత్తమ జాతీయ లిరిక్స్ అవార్డు దక్కింది. ఇక, రాజమౌళి దర్శకత్వం వహించిన ఆర్ఆర్ఆర్ చిత్రానికి 2021కు గాను ఆరు ఉత్తమ జాతీయ అవార్డులు దక్కాయి. అత్యధికంగా ఎంటర్టైన్ చేసిన ప్రజాదరణ పొందిన ఉత్తమ సినిమాగా జాతీయ అవార్డును ఆర్ఆర్ఆర్ దక్కించుకుంది. ఆర్ఆర్ఆర్ చిత్రానికి గాను జాతీయ ఉత్తమ సంగీత దర్శకుడి (బ్యాక్ గ్రౌండ్ స్కోర్)గా ఎంఎం కీరవాణి జాతీయ పురస్కారం దక్కించుకు న్నారు. ఈ చిత్రంలో కొమురం భీముడో పాట పాడిన కాలభైరవకు ఉత్తమ జాతీయ మేల్ ప్లే బ్యాక్ సింగర్ పురస్కారం లభించింది. ఈ సినిమాకు గాను ఉత్తమ కొరియోగ్రాఫర్గా ప్రేమ్ రక్షిత్కు నేషనల్ ఫిల్మ్ అవార్డు దక్కింది. బెస్ట్ స్టంట్ యాక్షన్ కొరియోగ్రాఫర్గా ఈ చిత్రానికే కింగ్ సోలోమాన్కు జాతీయ అవార్డు వరించింది. స్పెషల్ ఎఫెక్ట్స్ విభాగంలో వి.శ్రీనివాస్ మోహన్కు ఆర్ఆర్ఆర్ సినిమాకే నేషనల్ అవార్డు దక్కింది.

## ప్రశంసలు.. విమర్శలు

తెలుగు సినిమా విశ్వ విజేతల జాబితాలో చేరింది. అవార్డులు దక్కించుకున్న ఒక్కో సినిమాది ఒక్కో చరిత్ర, వేల మంది కష్టార్జితం. తెలుగు సినీ ప్రేమికుడు గర్వించదగిన క్షణాలే. అన్నింటికి మించి విశ్వ వేదికపై తెలుగు భాష నిలిచింది. పాటకు, చిత్రాలకు వచ్చిన అవార్డులతో దేశ ప్రధాని నుంచి తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు, అధికారులు నుంచి ప్రశంసలు మోసుకొచ్చాయి. కానీ.. ఇదే సమయంలో విమర్శలనూ తీసుకువ చ్చాయి. గంధం చెక్కల స్మగ్లర్ల కథ అంటూ విమర్శలు చేశారు. అదే సమయంలో జైబీమ్ సినిమాను ప్రస్తావిం చారు. జై బీమ్ వంటి సినిమాలకు రాకపోవడం పైనా విమర్శలు చేశారు. విమర్శలు, ప్రశంసలు ఎలా ఉన్నా.. ఎంత మేరకు చేసినా... విశ్వ వినీలాన తెలుగు సినిమా చరిత్రి స్వర్ణాక్షరాలతో లిఖించుకున్నది.









(బిగ్‌బాస్ షో... అప్‌డేట్స్)

# పవర్‌స్టార్ పక్కన బిగ్‌బాస్ శుభశ్రీ

## కెప్టెన్ రేసులో వాళ్లిద్దరు.. ఎవరికి ఎక్కువ ఛాన్స్..?

బిగ్ బాస్ సీజన్ 7లో మూడవ కెప్టెన్సీ టాస్క్ జరుగుతుంది. బుధవారం నుంచి శుక్రవారం వరకు గులాబి పురం, జిలేబి పురం అంటూ రెండు గ్రూపులుగా హౌస్ మేట్స్ ని డివైడ్ చేసి వాళ్ల మధ్య కొన్ని టాస్కులు పెట్టాడు. అయితే ఈ టాస్కుల్లో జిలేబి పురం వాళ్లు గెలవగా వాళ్లలో ఒకరికి కెప్టెన్ అయ్యే అవకాశం ఉంది. అయితే ఈ టాస్క్‌లో అర్జున్, సందీప్ ఇద్దరు ఫైనల్ కంటెండర్స్‌గా నిలిచారు. వాళ్లిద్దరి మధ్యే ఈ కెప్టెన్సీ ఫైనల్ రౌండ్ జరుగుతుంది. వీరిద్దరిలో అర్జున్ కెప్టెన్సీ టాస్క్ విన్ అయ్యాడని తెలు స్తుంది. ఆల్రెడీ డిస్నీ హాట్ స్టార్ లైవ్ లో ఈ కెప్టెన్సీ టాస్క్ ముగిసింది. అది ఈరోజు టెలికాస్ట్ అవుతుంది. హౌస్ లో ఐదు వారాల తర్వాత కెప్టెన్సీ టాస్క్ మొదలు పెట్టాడు బిగ్ బాస్. మొదటి వారం కెప్టెన్ గా పల్లవి ప్రశాంత్ కాగా.. రెండో వారం యావర్ కెప్టెన్ అయ్యాడు. ఇప్పుడు 3వ వారం కెప్టెన్ గా అర్జున్ అయ్యాడని తెలుస్తుంది. వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన అర్జున్ హౌస్ మెట్స్ అందరికీ గట్టి పోటీ ఇస్తున్నాడు. కెప్టెన్‌గా అర్జున్ హౌస్‌లో తన సత్తా చాటుతా డని చెప్పొచ్చు. ఇక ఈ వారం నామినేషన్స్ లో ఏడుగురు హౌస్ మెట్స్ ఉండగా వారిలో ఎవరు ఎలిమినేట్ అయ్యి హౌస్‌ని వీడతారన్నది తెలియాల్సి ఉంది. బిగ్ బాస్ సీజన్ 7 ఉల్టా పుల్టా కాన్సెప్ట్ లో భాగంగా ఏడు వారాలు ఆడియన్స్ ని ఎంగేజ్ చేయడంలో సూపర్ సక్సెస్ అవుతున్న బిగ్ బాస్ టీం రానున్న వారాల్లో కూడా ఇదే రేంజ్ లో అంతా ఉల్టా పుల్టా కాన్సెప్ట్ తో ఆడియన్స్ కు ఫుల్ ఎంటర్టైన్మెంట్ అందిస్తారని తెలుస్తుంది. సీజన్ 7 లో వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ కూడా పూర్తవగా ఎలిమినేటెడ్ కంటెస్టెంట్ లో రతిక మళ్లీ హౌస్ లోకి రీ ఎంట్రీ ఇస్తుంది. మరి ఈసారి రతిక ఎలా హౌస్ లో తన ఆట తీరుని ప్రదర్శిస్తుంది అన్నది చూడాలి. సీజన్ 7 కి సంబంధించి ఇంకా కొన్ని 7 వారాలు మాత్రమే ఉంది. టైటిల్ రేసులో ఎవరు ఉంటారు. సీజన్ 7 కాబట్టి టాప్ 5 కి బదులుగా టాప్ 7 ఉంటుందా సీజన్ లో టైటిల్ గెలిచే దిశగా ఎవరెవరు పోటీ పడుతున్నారు అన్న విషయాల మీద క్లారిటీ రావాల్సి ఉంది.

## పవర్‌స్టార్ పక్కన బిగ్‌బాస్ శుభశ్రీ

సినిమా ఇండస్ట్రీలో ఎప్పుడు ఎవరికి ఏ అవకాశం వరిస్తుందో అస్సలు చెప్పలేం. ఎందుకంటే ఒక్కోసారి రాత్రికి రాత కొంతమంది జీవితాలు మారిపోతాయి. ప్రస్తుతం బిగ్బాస్ సీజన్ 7 కంటెస్టెంట్ శుభశ్రీ రాయగురు పరిస్థితి ఇదే. మొన్నటివరకు పెద్దగా ఎవరికీ తెలియని ఈ ఒడిశా బ్యూటీ.. బిగ్బాస్కి వెళ్లిన తర్వాత తెలుగు రాష్ట్రాల ప్రజలు అందరికీ దగ్గరైపోయింది. ఇక ఆట కూడా బాగా ఆడుతుంది అనుకునే లోపే అనూహ్యంగా ఎలిమినేట్ అయిపోయింది. కానీ అంతా మన మంచికే అనుకున్నట్లుగా తాజాగా సుబ్బు సూపర్ ఛాన్స్ కొట్టేసింది. ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న " (ఓజీ) సినిమాలో బంపర్ ఆఫర్ దక్కించుకుంది. ఈ విషయాన్ని స్వయంగా తన ఇన్స్టాలో పోస్ట్ చేసింది సుబ్బు.

నా ఫేవరెట్ హీరో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ గారు నటిస్తున్న ఓజీ సినిమాలో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం నాకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఒక పక్కా పవర్స్టార్ ఫ్యాన్గా నా సంతోషం మాములుగా లేదు. నాలో ఉన్న టాలెంట్ను నమ్మిన డైరెక్టర్ సుజీత్ సార్, డీవీవీ మూవీస్కి పెద్ద థ్యాంక్స్ చెబుతున్నాను. అలానే ప్రతి క్షణం నన్ను ఎంకరేజ్ చేసి నన్ను ప్రేమిస్తున్న నా ఆడియన్స్కి స్పెషల్ థ్యాంక్స్. అంటూ డైరెక్టర్ సుజీత్ తీసుకున్న పిక్ను పోస్ట్ చేసింది సుబ్బు. నా పేరెంట్స్ గురించి తీయొద్దు.. శివాలెత్తిన శోభా.. అశ్వినిని టార్గెట్ చేసిన బ్యాచ్ మంచిదే అయింది.

ఈ పోస్ట్ చూసిన సుబ్బు ఫాలోవర్లు కంగ్రాట్స్ చెబుతూ కామెంట్లు పెడుతున్నారు. ఇది కదా సక్సెస్ అంటే సుబ్బు, బిగ్బాస్ కంటే పెద్ద ఆఫర్ కొట్టేశావ్, బిగ్బాస్ రీఎంట్ర ఛాన్స్ రాకపోవడం మంచిదే అయింది, పవర్ స్టార్ సినిమాలో ఛాన్స్ అంటే లైఫ్ సెట్ అంటూ కామెంట్లు పెడుతూనే ఉన్నారు. అయితే నిజానికి ఐదోవారంలో బిగ్బాస్ నుంచి ఎలిమినేట్ అయిపోయిన సుబ్బుకి రీఎంట్ర కోసం ఛాన్స్ వచ్చింది. దామిని, రతిక, శుభశ్రీలలో ఎవరికైతే హౌస్ మెట్స్ ఎక్కువ ఓట్లు వేస్తారో వాళ్లు బిగ్బాస్లోకి రీఎంట్ర ఇస్తారని నాగార్జున చెప్పారు. కానీ తీరా ఓటింగ్ ముగిసిన తర్వాత ఉల్టా పుల్టా ట్విస్ట్ అని చెప్పి ఎవరికి అయితే తక్కువ ఓట్లు వచ్చాయో వాళ్లే రీఎంట్ర ఇస్తారని ప్లేటు తిప్పేశారు. దీంతో సుబ్బు పాపకి ఛాన్స్ పోయింది. మొత్తానికి తక్కువ ఓట్లు సాధించిన రతిక బిగ్బాస్ హౌస్లోకి రీఎంట్ర ఇచ్చేసింది. కానీ ఇప్పుడు సుబ్బుకి పవన్ సినిమాలో ఛాన్స్ రావడంతో ఇంతకంటే ఏం కావాలంటూ ఫ్యాన్స్ సంతోషపడిపోతున్నారు.






## బిగ్ బాసా ? క్రికెట్ వరల్డ్ కప్పా ? ప్రేక్షకుల్లో కొత్త డైలమా !

భారత్‌లో ప్రస్తుతం బిగ్ బాస్ సీజన్ నడుస్తోంది. అదే సమయంలో క్రికెట్ వన్డే వరల్డ్ కప్ కూడా ఆసక్తికరంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ రెండు బిగ్ ఈవెంట్లలో ఏది చూడాలనే దానిపై ప్రేక్షకుల్లో గందరగోళం పెరుగుతోంది. ఈ రెండు ఈవెంట్లూ వేటివకే ప్రత్యేకమైనవి. ఒకటి పూర్తి వినోదాత్మక రియాల్టీ షో కాగా..మరొకటి యూత్ లో మజాను పెంచే మెగా క్రికెట్ ఈవెంట్. ఈ రెండు ఈవెంట్లూ ఒకే సారి, ప్రతీ రోజూ ఒకే సమయంలో కొనసాగుతుండటంతో ప్రేక్షకుల్లో ఏది చూడాలనే ప్రశ్న తలెత్తుతోంది.




ఈ ఏడాది అక్టోబర్ 5న వన్డే ప్రపంచ కప్ ప్రారంభమైంది. అదే సమయంలో కమల్ హాసన్ 'బిగ్ బాస్ తమిళ్ 7',అక్టోబర్ 1న, సుదీప్ 'బిగ్ బాస్ కన్నడ 10' అక్టోబర్ 8న ప్రారంభమ య్యాయి. అంటే వారం రోజుల వ్యవధిలో ఈ మూడు ఈవెంట్లు మొదలయ్యాయి. ఇదే క్రమంలో బిగ్ బాస్ తెలుగు కూడా గత నెల నుంచి కొనసాగుతోంది. ఈ వారం సల్మాన్ఖాన్ హోస్టా వ్యవహరిస్తున్న 'బిగ్ బాస్ 17' హిందీ ప్రారంభం కానుంది.

అదే సమయంలో బిగ్ బాస్ షోలతో పాటు క్రికెట్ వరల్డ్ కప్ కూడా టీవీల్లో దాదాపు ఒకే సమయానికి ప్రసారం అవుతున్నాయి. వీటిలో ఏ ఒక్క దాన్నీ సమయం మార్చే ఛాన్స్ లేదు. క్రికెట్ వరల్డ్ కప్ అంతర్జాతీయ ఈవెంట్ కావడంతో అన్ని దేశాలకూ మ్యాచ్ అయ్యేలా డేనైట్ మ్యాచ్ లు నిర్వహిస్తున్నారు. వీటిని మార్చేందుకు వీలు కాదు. అలాగని బిగ్ బాస్ రియాల్టీ సమయాన్ని మార్చేందుకూ వీలు లేదు. ఎందుకంటే ఈ షోల్లో ఉంటున్న కంటెంట్ ను రాత సమయాల్లో మాత్రమే ప్రసారం చేయాలనే నిబంధనలు ఉన్నాయి.

దీంతో ప్రేక్షకులు ఒకే సమయంలో ఈ రెండు ఆసక్తికర ఈవెంట్స్ ను తిలకించేందుకు వీల్లేకుండా పోతోంది. ఒకే సమయంలో బిగ్ బాస్ నూ, క్రికెట్ ను చూడలేరు కాబట్టి రెండింటిలో ఎక్కువ ఆసక్తికరంగా ఉన్న ఈవెంట్ ను చూసేందుకు ప్రేక్షకులు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా భారత్ ఆడే మ్యాచ్‌లు ఉన్న రోజు బిగ్ బాస్ వీక్షకుల సంఖ్య బాగా తక్కువగా ఉంటోంది. అలాగే ఇతర దేశాల మ్యాచ్ లు ఉన్నప్పుడు బిగ్ బాస్ షోలకు ఆదరణ ఎక్కువగా ఉంటోంది.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 27 అక్టోబర్ 2023

# ఈ వారం థియేటర్, ఓటీటీల్లో విడుదల కానున్న చిత్రాలు, వెబ్ సీరీస్‌లు

## ఓటీటీ రిలీజ్ అంటే కన్నీరుమున్నీరు

ఓటీటీ రిలీజ్ అంటే ఎక్కడో చిన్న అసంతృాప్తి. థియేటర్ రిలీజ్ ఇచ్చినంత కిక్కు ఓటీటీ రిలీజ్ ఇవ్వదు అన్నది చాలా మంది అభిప్రాయం. అందుకే ఏ హీరోయిన్ అయినా. .హీరో అయినా ఓటీటీ కంటే థియేటర్ రిలీజ్ అయితేనే బాగుంటుందని ఆశిస్తారు. కానీ రిలీజ్ అనేది వాళ్ల చేతుల్లో పని కాదు కాబట్టి...నిర్మాత ఎలా రిలీజ్ చేస్తే అందుకు కట్టుబడి ఉండాల్సిందే. అగ్ర హీరోల సినిమాలకు ఎలాంటి సమస్యలేదు. అవి నేరుగా థియేటర్లోనే రిలీజ్ అవుతుంటాయి. అయితే చిన్న హీరోలు.. హీరోయిన్లు ఈ విషయంలో బాగా నిరుత్సాహ పడాల్సిన సన్నివేశం కనిపిస్తుంది. తాజాగా తెలుగు అమ్మాయి అయిన బాలీవుడ్ బ్యూటీ అతిది రావు హైదరీ అలాంటి నిరుత్సాహానికి గురైన ఓ సందర్భాన్ని గుర్తు చేసుకుంది. ఈ బ్యూటీ నటించిన మలయాళ చిత్రం 'సుఫియమ్ సుజాతయమ్' అనే చిత్రం అమెజాన్ ప్రైమ్ లో రిలీజ్ అవుతుందన్న విషయం తెలిసి వాపోయిందిట.'తెలుగు ..హిందీ..తమిళం...మలయాళం లాంటి భాషల్లో సినిమాలు చేసాను. లాక్ డౌన్ ముందు నా తమిళ చిత్రం సైకో థియేటర్లో విడుదలై మంచి విజయం సాధించింది. అది రిలీజ్ అయిన కొన్ని రోజులకే లాక్ డౌన్ ప్రకటించారు. దాని తర్వాత నేను చేసిన మలయాళ చిత్రం 'సుఫియమ్ సుజాతయమ్' ని అమెజాన్ లో రిలీజ్ చేస్తున్నారని తెలిసింది. ఆ విషయం నా చెవిన పడగానే చాలా ఏడ్చాను. ఓటీటీలో రిలీజ్ అవుతున్న సినిమాని ప్రేక్షకులు ..ఆదరిస్తారో లేదో? అని చాలా కంగారు పడ్డాను. కానీ ఆ చిత్రం ఓటీటీలో కూడా అభిమానుల నీరాజనాలు అందుకుంది. అప్పుడే నా బాధంతా తొలగి పోయింది. వివిధ దేశాల నటీనటులు.. మలయాళంలో తెలియని వారు కూడా నాకు మెసెజ్ లు పంపించారు. రోజూ 30 నుంచి 40 మెసెజ్ లు వచ్చేవి. అంత మంచి స్పందన సోంత చేసుకన్న ఆ చిత్రం గురించి చిన్న పిల్లలా ఎందుకు ఏడ్చానా? అనిపించింది' అని అంది. ప్రస్తుతం అదితి రావు హైదరీ 'గాంధీ టాక్స్ ..'లయనీస్' చిత్రాల్లో నటిస్తోంది.






## డిసెంబర్ టోటల్ లాక్... థియేటర్లు కిట..కిట...!

దసరా ధమాకా దిగ్విజయంగా పూర్తయింది. 'భగవంత్ కేసరి'.. 'లియో'..' టైగర్ నాగేశ్వరావు' చిత్రాలతో ఈ దసరా షురూ అయింది. పండగ సీజన్.. సెలవులు కాబట్టి ఈ మూడు సినిమాలకు ఎలా లేదన్నా కలెక్షన్ల విషయంలో ఢోకా లేదు. బాలయ్య సినిమా మిగతా రెండింటికంటే మంచి టాక్ దక్కించుకుంది. ఆ లెక్కన అసలైనా దసరా బాలయ్యదనే చెప్పాలి. తెలుగు రాష్ట్రాల పరంగా బాలయ్య దూకుడికి తిరిగుండదు. ఇంకా దసరా సందర్భంగా కొన్ని సినిమాలు రిలీజ్ కానున్నాయి. ఆ సంగతి పక్కనబెడితే తదుపరి వచ్చేది క్రిస్మస్ సీజన్. దీంతో డిసెంబర్ లోనూ భారీగానే సినిమాలు కనిపిస్తున్నాయి. నెల ఆరంభం నుంచి ముగింపు వరకూ ఏదో ఒక సినిమా రిలీజ్ రేసులో కనిపిస్తుంది. నాలుగు శుక్రవారాల్లో భారీ ఎత్తున రిలీజ్ అవుతున్నాయి. టాలీవుడ్ తో పాటు కోలీవుడ్.. బాలీవుడ్ అన్ని భాషల్లోనూ పెద్ద ఎత్తున రిలీజ్ లు జరుగుతున్నాయి. డిసెంబర్ 1న 'యానిమల్' రిలీజ్ అవుతుంది. రణబీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగ తెరకెక్కిస్తోన్న సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అవు తుంది. ఇక డిసెంబర్ 7న నేచురల్ స్టార్ నాని నటిస్తోన్న 'హాయ్ నాన్న' రిలీజ్ అవుతుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు మంచి హైప్ తీసుకొచ్చాయి. డిసెంబర్ 8న నితిన్ 'ఎక్స్ట్రా' రిలీజ్ అవుతుంది. అదే రోజున వరుణ్ తేజ్ 'ఆపరేషన్ వాలంటైన్'..'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రాలు కూడా రిలీజ్ అవుతున్నాయి. ఆ మరుసటి రోజున 'రౌడీబోయ్స్' ఫేం అశిష్ నటిస్తున్న 'సెల్ఫిష్' రిలీజ్ అవుతుంది. అలాగే డిసెంబర్ 15న ధనుష్ నటిస్తోన్న 'కెప్టెన్ మిల్లర్' రిలీజ్ అవుతుంది. ఇక 'సలార్' అదే నెల 22న రిలీజ్ అవుతుంది. అదే రోజున షారుక్ ఖాన్ కూడా 'డంకీ'తో బరిలోకి దిగుతున్నాడు. ఇద్దరి మధ్య బాక్సాఫీస్ వద్ద పెద్ద యుద్ధమే జరుగు తుందని అంచనాలున్నాయి. ఇవన్నీ భారీ అంచనాల మధ్య వస్తున్న సినిమాలు. కోట్ల రూపాయల ప్రీ రిలీజ్ బిజినెస్ పూర్తిచేసుకుని ప్రేక్షకుల తుది తీర్పుకోసం వస్తున్న చిత్రాలు. ఇంకా చాలా సినిమాలు ఆ నెలలోనే రిలీజ్ అవుతున్నాయి. డిసెంబర్ మిస్ అయితే మళ్లీ రిలీజ్ కి రెండు..నెలలు ఆగక తప్పదు. ఎందుకంటే సంక్రాంతి అగ్ర హీరోల సినిమాలన్నీ క్యూలో ఉన్నాయి. థియేటర్లన్నీ వాటికే కేటాయిస్తారు కాబట్టి డిసెంబర్లో చాలా సినిమాలు వచ్చేస్తాయి. దీంతో ఆనెలంతా థియేటర్లన్నీ కోలాహాలంగా మారుతాయి.




## సినిమాలకు ఇదే పెద్ద డ్యామేజ్

ఈ మధ్యకాలంలో యుట్యూబ్ ఛానల్స్‌లో పబ్లిక్ టాక్ అంటూ హడావిడి ఎక్కువ అయ్యింది. రివ్యూల కంటే ముందుగా జనం పబ్లిక్ టాక్ చూస్తారనే ఉద్దేశ్యంతో వందల సంఖ్యలో యుట్యూబ్ ఛానల్స్ పబ్లిక్ టాక్ అంటూ



థియేటర్స్ దగ్గర హడావిడి చేస్తాయి. అయితే ఇలా పబ్లిక్ టాక్ ఇచ్చేవారిలో పబ్లిక్ కంటే పెయిడ్ ఆర్టిస్టులు ఎక్కువ అవుతున్నారు. ప్రతి సినిమాకి కామన్‌గా కొంత మంది మాత్రం పబ్లిక్ ముసుగులో రివ్యూలు ఇచ్చేస్తూ ఉంటారు. కొన్ని సినిమాలకి సూపర్ హిట్, బ్లాక్ బస్టర్ హిట్ అంటూ వీళ్ళు ఊదరగొడతారు. యుట్యూబ్ ఛానల్స్ కూడా వీరిని హైలైట్ చేస్తూ పబ్లిక్ టాక్ అంటూ పోస్ట్ చేస్తూ ఉంటాయి. కొన్ని యుట్యూబ్ ఛానల్స్ అయితే ఏవో పాత సినిమాలకి తీసుకున్న పబ్లిక్ టాక్ టాక్ లేటెస్ట్ మూవీస్‌కి సంబందించిన టాక్ గా రిప్రజెంట్ చేస్తూ ఉంటారు. ఈ ట్రెండ్ ఈ మధ్యకాలంలో భాగా ఎక్కువైంది. కొంత మంది నిర్మాతలు కూడా ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తూ ఉన్నారు. అయితే తాజాగా విడుదలైన ఒక సినిమాకి సంబందించిన యుట్యూబ్ లో పబ్లిక్ టాక్ అంటూ కొంతమంది రివ్యూలు చెప్పారు. అయితే ఆ సమయానికి ప్రసాద్ మల్టీప్లెక్స్‌లో కేవలం సినిమా ఫస్ట్ హాఫ్ మాత్రమే కంప్లీట్ అయ్యింది. ఈ విషయాన్ని థియేటర్ మేనేజర్ వీడియోని టాక్ చేసి ఫస్ట్ హాఫ్ మాత్రమే కంప్లీట్ అయిన మూవీకి థియేటర్స్ బయట రివ్యూలు ఇస్తున్నారు అంటూ కామెంట్స్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్ అయ్యింది. అలాగే వినాయక నవరాత్రి నిమజ్జనం రోజున ప్రసాద్ మల్టీప్లెక్స్ లో మూవీ రివ్యూ, పబ్లిక్ టాక్ అంటూ ఒక యుట్యూబ్ ఛానల్స్ వీడియో పోస్ట్ చేసింది. నిజానికి ఆ రోజు ప్రసాద్ మల్టీప్లెక్స్ థియేటర్స్ ఓపెన్ చేయలేదు. కాని వ్యూస్ కోసం, ఫేక్ రివ్యూలు, ఫేక్ పబ్లిక్ టాక్‌లు ఇచ్చే యుట్యూబ్ ఛానల్స్ ఈ మధ్య కాలంలో ఎక్కువ అయిపోయాయని ఇలాంటి సంఘటన ద్వారా తెలిసిపోతోంది.

# 1933లోనే నాలుగు నిమిషాల లిప్‌లాక్




ఒకప్పుడు హాలీవుడ్ సినిమాలకే పరిమితం అనుకున్న లిప్ లాక్ సన్నివేశాలు ఇప్పుడు ప్రాంతీయ భాష చిత్రాల్లో కూడా కనిపిస్తున్నాయి. ప్రేక్షకులు ఒకప్పుడు లిప్ లాక్ సన్నివేశం ఉంటే ఎక్కువగా మాట్లాడుకునే వారు.. ఇప్పుడు లిప్ లాక్ సన్నివేశం అనేది చాలా నార్మల్ విషయం. ముద్దు సన్నివేశం ఉండటం అనేది పరిపాటి అయింది. ఇప్పుడు ఇండియన్ సినిమాల్లో ముద్దు సన్నివేశాలు కామన్ కానీ... పాతికేళ్ల ముందు వరకు ముద్దు సన్నివేశాలు అంటే చాలా చర్చ జరిగేది. ఇక అంతకు ముందు చిన్న ముద్దు సన్నివేశాన్ని కూడా రాద్ధాంతం చేస్తూ విమర్శించిన వారు ఉన్నారు. అలాంటిది 1933 లోనే ముద్దు సీన్ అంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇండియన్ సినిమాలో మొదటి ముద్దు సీన్ గా కర్మ సినిమాలో దేవికారాణి మరియు హిమాన్షు రాయ్ లు పెట్టిన ముద్దు సీన్ నిలుస్తుంది. స్వాతంత్ర్యం కూడా రాని భారతంలో దేవికారాణి ముద్దు సన్నివేశంలో నటించి సాహసం చేసింది అనుకోవచ్చు. ఇలాంటి సన్నివేశాలను అప్పుడు కలలో కూడా ఊహించరు. అలాంటిది సినిమా లో కనిపించడం తో అంతా అవాక్కయ్యారు. కర్మ సినిమాలో దేవికారాణి ముద్దు సీన్ లో నటించింది భర్త హిమాన్షు రాయ్ తో అవ్వడంతో కొందరు పర్వాలేదు అన్నట్లుగా కామెంట్స్ చేస్తే.. ఎంత భర్త అయితే మాత్రం నలుగురు చూస్తూ ఉండగా ఏంటి ఆ ముద్దులు అన్నట్లుగా కొందరు విమర్శించారు. కర్మ సినిమాలో ఈ భార్య భర్తలు ఏకంగా నాలుగు నిమిషాల పాటు అధర చుంబన సన్నివేశం లో కనిపించారు.



# హీరోయిన్‌గా ఉన్నప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నా



సుహాసిని అనగానే మనకు ఒక హోమ్లీ హీరోయిన్ గుర్తుకొస్తారు. హీరోయిన్ గా ఎన్నో చిత్రాల్లో నటించిన ఆమె.. ఏరోజు కూడా గ్లామర్ షో చేయలేదు. వస్త్రధారణ విషయంలో కూడా ఆమె ఏనాడూ హద్దులు దాటలేదు. అయితే హీరోయిన్ గా చేసేటప్పుడు తాను చాలా ఇబ్బందులు పడ్డానని ఆమె తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అసభ్యకరమైన సన్నివేశాల్లో నటించాల్సి వస్తే తాను తిరస్కరించేదాన్నని చెప్పారు. ఓ సినిమాలో హీరో ఒడిలో కూర్చునే సన్నివేశం ఉందని... అయితే పరాయి వ్యక్తి ఒడిలో కూర్చునే సీన్ కాబట్టి ఆ సీన్ ను తాను చేయనని చెప్పానని తెలిపారు.

అదే సినిమాలో హీరోతో కలిసి ఐస్ క్రీమ్ తినే సీన్ ఉందని... హీరో తిన్న ఐస్ క్రీమ్ నే తినాలని తనకు చెప్పారని... వేరే వాళ్లు తిన్న ఐస్ క్రీమ్ ను తాను తినడం ఏమిటని సీరియస్ అయ్యానని చెప్పారు. అయితే తాను చెప్పిన విధంగా చేయాలని కొరియోగ్రాఫర్ తనపై సీరియస్ అయ్యాడని... అయినా తాను అంగీకరించలేదని... ఎంగిలి ఐస్ క్రీమ్ తినడం కాదు, కనీసం ముట్టుకోనని చెప్పానని... దీంతో ఐస్ క్రీమ్ మార్చారని తెలిపారు.

# జయప్రదకు షాకిచ్చిన కోర్టు
# 15 రోజుల్లోగా లొంగిపోవాలని ఆదేశం



ఉద్యోగులకు ఈఎస్ఐ చెల్లింపుల్లో అవకతవకల కేసులో తనకు విధించిన జైలు శిక్షను రద్దు చేయాలంటూ కోర్టును ఆశ్రయించిన ప్రముఖ నటి జయప్రదకు చుక్కెదురైంది. 15 రోజుల్లోగా కోర్టులో లొంగిపోవాలని శుక్రవారం ఆదేశించిన మద్రాస్ హైకోర్టు రూ.20 లక్షలు కూడా డిపాజిట్ చేయాలంటూ తీర్పు వెలువరించింది.

కేసు పూర్వాపరాల్లోకి వెళితే, చెన్నైకి చెందిన రామ్కుమార్, రాజ్బాబులతో కలిసి జయప్రద అన్నాసాలైలో గతంలో ఓ థియేటర్ నిర్వహించారు. ఆ సమయంలో సిబ్బందికి ఈఎస్ఐ చెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడ్డారని ఎగ్మూర్ కోర్టులో కేసు దాఖలైంది. ఈ క్రమంలో న్యాయస్థానం జయప్రద సహా ముగ్గురికి ఆరు నెలల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ ఆగస్టులో తీర్పు వెలువరించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ జయప్రద హైకోర్టులో అప్పీలు చేసుకున్నారు. పిటిషన్పై విచారణ సందర్భంగా న్యాయమూర్తి, ఈఎస్ఐ బాకీ కింద రూ.37.28 లక్షలు చెల్లించడం కుదురుతుందా? లేదా? అనే విషయంలో స్పష్టత ఇవ్వాలని జయప్రదను కోరారు. రూ.20 లక్షలు చెల్లిస్తానని ఆమె చెప్పగా ఈఎస్ఐ తరపు న్యాయవాది వ్యతిరేకించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం శుక్రవారం జయప్రద పిటిషన్ కొట్టేస్తూ తీర్పు వెలువరించింది.

# పెళ్లయిన హీరోయిన్లకు డిమాండ్

**ఈ వారం సూర్యచిత్ర కథానాయిక**

పెళ్లి అయిన హీరోయిన్లకు డిమాండ్ తగ్గింది అన్నది ఒకప్పటి మాట. నేటి సన్నివేశం అందుకు పూర్తి భిన్నం. పెళ్లైతేనే బిజీ అవుతాం! అన్న తీరున తాజా సన్నివేశం కనిపిస్తుంది. మార్కెట్ లో క్రేజీ భామలుగా దూసుకుపోవాలంటే? పెళ్లి చేసుకోవాలి... ఇద్దరు పిల్లలకు తల్లి అవ్వాలి! అప్పుడే మరింత బిజీ అవుతామని ఈ భామల్నిచూస్తే తెలుస్తుంది. పెళ్లికి ముందువరకూ ఒకలాసాగిన జర్నీ వివాహం అనంతరం రెట్టింపు వేగంతో దూసుకుపోతున్నట్లు కనిపిస్తుంది. నటీమణులుగా తమ రేంజ్ ని అంతకంతకు పెంచుకుంటూ ముందుకెళ్లిపోతున్నారు? అన్నడానికి కొంత మంది భామల్ని ఉదహరించొచ్చు.

మరో సీనియర్ డైరెక్టర్ రణవీర్ సింగ్ ని పెళ్లాడిన తర్వాత దీపికా పదుకొణే సినిమాల వేగం పెంచిన పెంచింది. పెళ్లైన నాలుగేళ్లలో ఏడు సినిమాలు చేసింది. అప్పటివరకూ కమర్శియల్ చిత్రాల్లోనే నటించిన అమ్మడు సోలోగానూ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటడం మొదలు పెట్టింది. 'పద్మావత్' చిత్రంతో బాక్సాఫీస్ నే షేక్ చేసిన నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం దీపిక 2024 క్యాలెండర్ కూడా ఫిల్ అయింది. పారితోషికం రెట్టింపు చేసింది. కల్కితో టాలీవుడ్ లోనూ ఎంట్రీ ఇస్తోన్న సంగతి తెలిసిందే. ఇది రూ.300కోట్ల లెక్క ఇక కత్రినాకైఫ్ రెండేళ్ల క్రితం విక్కీ కౌశల్ ని ప్రేమించి పెళ్లి చేసుకుంది. అప్పటి నుంచి క్యాట్ సినిమాలు వేగంగా పూర్తిచేయలేదు కానీ..డిమాండ్ మాత్రం పీక్స్ లో ఉంది. ఒక్కో సినిమాకి కోట్లలో ఛార్జ్ చేస్తుంది. ఈ ఛార్జ్ విమర్శలకు సైతం దారి తీసింది. ప్రస్తుతం 'టైగర్-3'..'మేరి క్రిస్మస్' సినిమాలు చేస్తుంది. కొత్త ప్రాజెక్ట్ లకు అడ్వాన్సులు అందుకుంది. వాటిని అధికారికంగా కన్ఫమ్ చేయాల్సి ఉంది. అలాగే ఇదే ఏడాది సిద్దార్ధ్ మల్హోత్రాని పెళ్లాడి కొత్త జీవితం ప్రారంభించింది కియారా అద్వాణి జర్నీ కూడా రెట్టింపు వేగంతో దూసుకుపోతుంది. బాలీవుడ్ తో పాటు టాలీవుడ్‌లోనూ సినిమాలు చేస్తుంది. ఎంతో మంది నాయికలు ఉన్నా



శంకర్ పట్టుబట్టి మరీ 'గేమ్ ఛేంజర్' కోసం ఎంపిక చేసాడు. అమ్మడి లైనప్‌లో ఇంకా చాలా సినిమాలున్నాయి. అలాగే రణబీర్ కపూర్ తో వివాహం తర్వాత అలియాభట్ ఏ రేంజ్ కి వెళ్తుందో కళ్లముందు కనిపిస్తూనే ఉంది. వరుస విజయాలతో సత్తా చాటుతుంది. జాతీయ అవార్డుల సైతం కైవసం చేసుకుంది. 'హార్ట్ ఆఫ్ స్టోన్' సినిమాతో హాలీవుడ్ లోనూ లాంచ్ అవుతుంది. 'గంగూబాయి కతియావాడి' తో సోలో నాయికగానూ సత్తా చాటింది. క్రైసస్ లో రిలీజ్ అయినా ఆ సినిమా బాలీవుడ్ కి మంచి బూస్టింగ్ ఇచ్చింది. అదే సినిమాకి ఉత్తన జాతీయ నటి అవార్డు అందుకుంది. అలియా ఎస్ చెప్పాలేగానీ టాలీవుడ్ మేకర్స్ క్యూలో ఉంటారు. టైటిల్ తోనే మాయ చేసేలా.. వీళ్లందరి కంటే సీనియర్లు అయినా కరీనాకపూర్...ప్రియాంక చోప్రా...రాణీ ముఖర్జీ లాంటి వారు మెరుపు వేగంతో కెరీర్ పరంగా దూసుకుపోతున్నారు. కరీనా...రాణీ ముఖర్జీ లు సోలో భామలుగా ఫోకస్ చేస్తున్నారు. మార్కెట్ లో తమకంటూ ఓబ్రాండ్ ఐడెంటిటీ ఉండే కాన్సెప్ట్ లతో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఇక ప్రియాంక చోప్రా గ్లోబల్ స్థాయిలోనే వెలిగిపోతున్న వైనం కనిపిస్తూనే







ఉంది. నిక్ జోనాస్ తో వివాహం తర్వాత అమెరికాలో కాపురం పెట్టి ఇండియాని షేక్ చేస్తుంది. అవకాశాలు ఇస్తామన్న బాలీవుడ్ లో సినిమాలు చేయని రేంజ్‌కి వెళ్లిపోయింది. అలాగే సౌత్ నుంచి నయనతార పెళ్లైన బ్యూటీల్లో అగ్ర పధాన కనిపిస్తుంది. ఇటీవలే 'జవాన్' తో భారీ హిట్ అందుకుంది. పెళ్లి అయిన తర్వాత అందుకున్న తొలి సక్సెస్ ఇది. దీంతో బాలీవుడ్ లోనూ అమ్మడు చక్రం తిప్పడం ఖాయమని తేలిపోయింది. ఉత్తరాది హీరోయిన్లకు అక్కడ గట్టిపోటీ ఇస్తుందని అంచనాలున్నాయి. టాలీవుడ్.. కోలీవుడ్‌లో ఇప్పటికే తాను సాధించాల్సిందంతా పూర్తయింది. ఈనేపథ్యంలో ట్రిగర్ బాలీవుడ్ పై గురి పెట్టింది. ఇక సమంత చైతన్యతో విడాకుల తర్వాత నటిగా ఎంత బిజీ అయిందో తెలిసిందే. కమర్శియల్ చిత్రాలతో పాటు ఉమెన్ సెంట్రిక్ చిత్రాలతోనూ అలరించే ప్రయత్నం చేస్తుంది. 'యశోద'..'యూటర్న్' లాంటి సినిమాలు తనకో సోలో ఐడెంటిటీని తెచ్చిపెట్టాయి. ప్రస్తుతం చెన్నై స్టోరీస్ లో నటిస్తోంది. అలాగే ఐటం పాటల్లోనూ తగ్గేదేలే అంటూ సత్తా చాటుతుంది. 'ఊ అంటావా 'పాటతో పాన్ ఇండియానే షేక్ చేసింది. ఇదంతా పెళ్లి తర్వాత సామ్ లో వచ్చిన కెరీర్ మార్పు. అలాగే చందమామ కాజల్ అగర్వాల్ ఓ బిడ్డకు తల్లైనా అమ్మడి వేగం ఏమాత్రం తగ్గలేదు. ఇటీవలే 'భగవంత్ కేసరి'తో మరో సక్సెస్ ఖాతాలో వేసుకుంది. 'సత్యభామ' లాంటి లేడీ ఓరియేంటెడ్ సినిమా చేస్తుంది. సీనియర్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ కనిపిస్తుంది. కెరీర్ ముగిసిపోయింది అన్న విమర్శలకు అవకాశాలందుకుని ధీటైన బధులిస్తుంది.




# క్వీన్‌ని వెంటాడుతున్న గతం



కంగన నటించిన 'చంద్రముఖి 2' వాణిజ్యపరంగా డిజాస్టర్గా నిలిచింది. సమీక్షలు అంతంత మాత్రమే. మణికర్ణిక తర్వాత తనకు ఇప్పటి వరకూ అసలు సక్సెస్ లేదు. ధాకడ్ డిజాస్టర్ కాగా, తలైవి ఫ్లాప్గా మిగిలింది. కొన్ని వరుస పరాజయాల తర్వాత కంగన మార్కెట్ పరిస్థితి ఎలా ఉంది? అనేది అర్థం చేసుకోవడానికి 'తేజస్' అడ్వాన్స్ బుకింగులే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇంతకుముందు టీజర్, ట్రైలర్ తో ఆకట్టుకున్నా కానీ తేజస్ కి ప్రీబజ్ ఆశించినంత లేదు. హైప్ కూడా రాలేదు. ఫలితంగా ఈ సినిమా అడ్వాన్స్ బుకింగులు తీసికట్టుగా ఉన్నాయని ట్రేడ్ చెబుతోంది. నేషనల్ చైన్ ఆఫ్ మల్టీప్లెక్స్ లైన, సినిపోలిస్‌లో ఇప్పటి వరకు 1000 టిక్కెట్లు కూడా అమ్ముడుపోలేదని ట్రేడ్ చెబుతోంది. ఈ చిత్రం శుక్రవారం (27 అక్టోబర్) విడుదల కానుంది. ఈ సినిమా 2 కోట్ల నెట్ ఓపెనింగ్ సాధిస్తే అది అద్భుతమేనని విశ్లేషిస్తున్నారు. మోదీని భగవంతుడు అని కీర్తిస్తున్న కంగన తన సినిమా తేజస్‌ని ప్రమోట్ చేయడంలో బిజీగా ఉంది. మంత్రులు, నాయకులతో కలిసి ఉన్న ఫోటోలను కూడా కంగన షేర్ చేస్తోంది. అయితే ఇవేవీ కంగన సినిమాకి కలిసి వస్తాయని అనుకోలేం. మంచి మౌత్ టాక్ ఏ సినిమాని అయినా నిలబెట్టే ఛాన్సుంటుంది. గత పరాభవాల దృ్యాఎష్ట్యా భారీ అడ్వాన్స్ బుకింగులు లేకపోవచ్చు. కానీ తేజస్‌కి మంచి మౌత్ టాక్ వస్తే గనుక దానికనుగుణంగా సుదీర్ఘ కాలంలో సేవ్ అవుతుందని అంచనా వేస్తున్నారు. పాజిటివ్ టాక్ అన్నివిధాలా సహకరిస్తుంది.

# నాని 31 మరో క్రేజీ కాంబో షురూ

నేచురల్ స్టార్ నాని హీరోగా, వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో అంటే సుందరానికి మూవీ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఎవరేజ్ టాక్ తెచ్చు కుంది. ఈ చిత్రం తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న వివేక్ ఆత్రేయ మళ్ళీ నానితోనే కొత్త మూవీ స్టార్ట్ చేశారు. ఈ సారి లవ్ స్టోరీ కాకుండా డిఫరెంట్ జోనర్ కథని వివేక్ ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది. హాయ్ నాన్న మూవీ రిలీజ్‌కి రెడీ అవుతూ ఉండటంతో నేచురల్ స్టార్ నాని ఈ సినిమాని ఈ మూవీ షూటింగ్‌కి రెడీ అయిపోయాడు. డివివి దానయ్య భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించబోతూ ఉండటం విశేషం. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాకి సంబందించిన ఒక మేకప్ టెస్ట్ షూట్ వీడియో రిలీజ్ చేసి మూవీ రెండు రోజుల్లో ప్రారంభం కాబోతోం దని చిత్ర యూనిట్ ప్రకటిం చింది. ఈ నెల 23న సినిమా పూర్తి డీటెయిల్స్ ఎనౌన్స్ చేయడంతో పాటు 24న ముహూర్తం షూటింగ్ తో ప్రారంభోత్సవం జరిగిందని కన్ఫర్మ్ చేశారు. ఈ సారి నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో సరికొత్త కథ రాబోతోందని ఈ ట్రైల్ వీడియో బ్యాగ్రౌండ్ స్కోర్ బట్టి తెలుస్తోంది. అలాగే మునుపెన్నడూ చూడని విధంగా నానిని ఈ చిత్రంలో వివేక్ ఆత్రేయ చూపించ బోతున్నట్లు తెలుస్తోంది. నాని31 వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా ప్రారంభం కాబోతోంది. ఈ సినిమాకి సంబందించిన క్యాస్టింగ్ అండ్ క్రూ గురించి పూర్తి వివరాలు 24న తెలిసే అవకా శం ఉంది. అలాగే మూవీ పాన్ ఇండియా రేంజ్‌లో ఉండబోతోందా లేదంటే కేవలం తెలుగుకి మాత్రమే పరిమితం అవుతుందా అనేది కూడా తెలియాల్సి ఉంది. ఇప్పటి వరకు వివేక్ ఆత్రేయ మూడు సినిమాలు చేయగా అందులో లవ్ స్టోరీతో పాటు సింపుల్ కామెడీని మిక్స్ చేసి కథలు చెప్పే ప్రయత్నం చేశారు. అయితే ఇప్పుడు నాని సినిమా ద్వారా తనలోని కమర్షియల్ డైరెక్టర్ ని బయటకి తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నాడనే టాక్ వినిపిస్తోంది.




# కమల్‌హాసన్ వెయ్యి కోట్ల కథ

ఎంచుకున్న కథ, పాత్రకు తగ్గట్టు అంకితభావంతో నటించే నటీనటులకు ఇప్పుడు కొదవేమీ లేదు. అయితే ఇలాంటి వారందరికీ విశ్వనటుడు కమల్ హాసన్ ఒక స్ఫూర్తి. అతడి టెక్నిక్ అన్ని విధాలుగా నేటితరం తారలకు నటనలో మాస్టర్ క్లాస్ కావచ్చు. ఉలగనాయగన్ ఒక పాత్రలోకి, సన్నివేశంలోకి పరకాయ ప్రవేశం చేయడానికి చాలా లోతుగా వెళతాడు. ఒక్కోసారి తనని తాను నటుడనే విషయాన్నే మర్చిపోతాడు. అంతగా జీవించేయడం అన్నది అతికొద్ది మందికి మాత్రమే సాధ్యం. అతడు తనను తాను నటుడనే విషయాన్ని మరచిపోయిన ఘటనలలో ఒకటి ఇప్పుడు నెటిజనుల్లో హాట్ డిబేట్ కి తెర తీసింది. కమల్ హాసన్ ప్రయోగం మరుదనా యగం గురించి బయటి ప్రపంచానికి తెలిసింది చాలా తక్కువ. ఈ సినిమా కొంతభాగం తెరకెక్కి మధ్యలో ఆగిపోయిందని మాత్రమే తెలుసు. దీనికోసం కోట్లాది రూపాయలను కమల్ బూడిదలో పోసారని భావిస్తారు. అయితే ఈ సినిమా కోసం ఆరోజుల్లోనే విశ్వనటుడు కమల్ హాసన్ 1000 కోట్ల బడ్జెట్‌ని పెట్టాలని ఆశించా రని చెబుతారు. 1991లో కమల్ హాసన్ 1000 కోట్ల (ద్రవ్యోల్బణం-సర్దుబాటు) బడ్జెట్‌తో సినిమా తీయాలని కలలుగన్నారు. మరుదనాయ గం అనే అసాధారణమైన ప్రాజెక్ట్ ని ప్రారంభించారు. ఈ సినిమా కథాంశం ఆసక్తికరం. 18వ శతాబ్దపు స్వాతంత్ర్య సమరయోధుడు మరుదనాయ గం పిళ్లై జీవితకథ ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించాలని భావించారు. ఆరోజుల్లోనే ఆయన లార్జర్ దేన్ లైఫ్ పాత్రలతో మ్యాజిక్ చేయాలనుకున్నారు. అతి భారీతనంతో తెరకెక్కించాల్సిన సినిమా కాబట్టి చాలా ఆలస్యమైంది. చివరికి దీనిని పూర్తి చేయడంలో విఫలమయ్యారు. అయితే అప్పటికే కొంత భాగం చిత్రీకరణ పూర్తయింది. ఇందులో ఒక సీన్ కోసం కమల్ కోట్లు ధారపోసాడు. మరుదనాయగం కథానుసారం చెన్నై పర్యటనలో ఉన్న 'క్వీన్ ఎలిజబెత్ ' కోసం ఒక సన్నివేశాన్ని చిత్రీకరించాల్సి ఉంది. దానికోసం కమల్ కోట్లు ఖర్చు చేశాడు. ఆ సీన్ కోసం కమల్ డెడికేషన్‌ని చూసిన సదరు నటి ఆశ్చర్యపోయింది. ప్రతి విభాగంలో పరిపూర్ణతను సాధించడానికి కమల్ హాసన్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ తారాగణం, టెక్నీషియన్లను ఓచోటికి తెచ్చారు. ప్రపంచం గుర్తించే విధంగా భారతీయ సినిమాని మ్యాప్లో ఉంచాలనే దృ్యాఎక్పథంతో, గొప్ప పట్టుదలతో అతడి ప్రయత్నించాడు. ట్రీట్మరుదనాయగంలో టైటానిక్ హీరోయిన్ కేట్ విన్స్లెట్కు మార్షాగా స్త్రీ పాత్రను ఆఫర్ చేసాడు అంటే అర్థం చేసుకోవాలి. అంతే కాదు మరాఠా పాలకుడు, తంజావూరుకు చెందిన ప్రతాప్ సింగ్ పాత్రను పోషించడానికి సూపర్ స్టార్ రజనీకాంత్ను సంప్రదించారు. అతిథి పాత్రలో అమితాబ్ బచ్చన్ కూడా నటించారు. నేటికీ ఏ భారతీయ సినిమాలోనైనా ఇలాంటి తారాగణాన్ని ఊహించలేం. మూడు దశాబ్దాల తర్వాత




కూడా ఇలాంటి అసాధారణ ప్రాజెక్టు గురించి చర్చ సాగుతోంది అంటే దానికోసం కమల్ ఎంతగా తపన పడ్డారో అర్థం చేసుకోవాలి. కమల్ హాసన్ 'అంకితభావం' 30+ సంవత్సరాల వ్యవధిలో అనేక విఫల ప్రయత్నాల తర్వాత కూడా ఈ చిత్రం కోసం ఆయన ఆరాటపడుతూనే ఉంటారని సన్నిహితులు చెబుతారు.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 27 అక్టోబర్ 2023

# త్రివిక్రమ్ వారసుడు హీరోలా ఉన్నాడే

స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ ఫ్యామిలీ గురించి చాలా తక్కువ. ఆయన కుటుంబ సభ్యులు ఎవరూ సినిమాల్లో పెద్దగా కనిపించరు. త్రివిక్రమ్ సతీమణి సౌజన్య ఇప్పుడిప్పుడు మీడియాలో కనిపిస్తున్నారు. ఆమె మంచి క్లాసికల్ డాన్సర్. అప్పుడప్పుడు డాన్సు షోల్లో చేస్తుంటారు. ఆ వీడియోలు రేర్ గా నెట్టింట వైరల్ అవుతుంటాయి. అయితే ఈ మధ్య కాలంలో ఆమె సౌజన్య నిర్మాణంలో భాగమవుతున్నారు. సితార ఎంటర్ టైన్ మెంట్స్ తో కలిసి జర్నీ చేస్తున్నారు. అలా సౌజన్య పేరు ఈ మధ్య ఎక్కువగా వినిపిస్తుంది. అయితే త్రివిక్రమ్ పిల్లల గురించి పెద్దగా తెలియదు. ఆయనకు ఎంత మంది కుమారులు...కుమార్తెలు అన్నది తెలియదు. ఇంతవరకూ వాళ్ల గురించి ఏ వివరాలు కూడా బయట రాలేదు. గురూజీ ఏ సందర్భంలోనూ చెప్పింది. తాజాగా త్రివిక్రమ్ కుమారుడి ఫోటో ఒకటి ఇన్ స్టాలో వైరల్ గా మారింది. దివంగత గీత రచయిత సిరివెన్నెల సీతారామ శాస్త్రి -సౌజన్య బంధువు అయిన రాజా చెంబోలు తన ఇన్స్టాగ్రామ్ స్టోరీలో ఒక చిత్రాన్ని పంచుకున్నారు. ఫోటోలో సౌజన్య వెనుక రిషీ కనిపిస్తున్నాడు. ఇద్దరు వైజాగ్ నుంచి హైదరాబాద్ కి తిరుగు ప్రయాణంలో తిసిన సెల్ఫీ ఇది. రిషీ చూడటానికి హీరో కటౌట్. మంచి హైట్ ఉన్నాడు. త్రివిక్రమ్ కి అచ్చు గుద్దినట్లే ఉన్నాడు. కళ్లద్దాలు మాత్రం భారీగానే ఉన్నాయి. త్రివిక్రమ్ లానే జీనియస్ లా కనిపిస్తున్నాడు. రిషీ దర్శకుడిగా లాంచ్ అయ్యే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది. అతని తెలివి తేటలకు మంచి దర్శకుడు కాగలడని కుటుంబం భావిస్తు న్నట్లు వినిపిస్తుంది. అదే జరిగితే టాలీవుడ్ కి మరో జూనియర్ త్రివిక్రమ్ దొరికినట్లే. ప్రస్తుతం రిషీ తల్లితో కలిసి చిత్ర నిర్మాణ రంగంపై నైపుణ్యం సంపాదించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. రిషీని ఇంతవరకూ త్రివిక్రమ్ ఎక్కడా పరిచయం చేయలేదు. ఏ వేడుకకు తన వెంట తీసుకొచ్చింది లేదు. మరి ప్రచారం జరుగుతున్నట్లు రిషీ దర్శకుడు అవుతాడా? హీరో అవుతాడా? అన్నది ధృవీకరించాల్సింది గురూజీనే.



# ఈయనకి ఇదేం సెంటిమెంటో



అట్లీ సినిమా అంటే తెరంతా అందంగా కనిపించాల్సిందే. ఒకే హీరోకి ఇద్దరు..ముగ్గురు హీరోయిన్లు తప్పనిసరి. హీరో పాత్రల్ని బట్టి హీరోయిన్లను ఎంపిక చేస్తుంటాడు. వాటికి సపోర్టింగ్ రోల్స్ లోనూ స్టార్ క్యాస్టింగ్ యాడ్ అవుతుంది. అందులోనూ ఎక్కుగా గాళ్స్ గ్యాంగ్ కనిపిస్తుంది. గాళ్స్ గ్యాంగ్ తోనే 'బిగిల్' లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ఇటీవల రిలీజ్ అయిన 'జవాన్' కూడా గాళ్స్ గ్యాంగ్ తోనే 700 కోట్లు కొల్లగొట్టాడు. షారుక్ చుట్టూ ఇంత మంది బ్యూటీలు అవసరమా? అని కొన్ని రకాల విమర్శలు తెరపైకి వచ్చాయి. వాటికి షారుక్ ధీటైన కౌంటర్ కూడా ఇచ్చాడు.అది వేరే సంగతి. తాజాగా బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్ తో అట్లీ మరో చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇది అట్లీ మార్క్ యాక్షన్ ఎంటర్ టైనర్. ఇందులో వరుణ్ కి జోడీగా కీర్తి సురేష్ ని హీరోయిన్ గా తీసుకున్నాడు. అలాగే ఓ కీలక పాత్రకి వామికా గబ్బిని ఎంపిక చేసారు. అయితే స్టోరీ డిమాండ్ మేరకు సెకెండ్ లీడ్ కి ఛాన్స్ ఉంది. దీంతో ఆ పాత్ర కోసం సాన్యామల్హోత్రాని తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ బ్యూటీ జవాన్‌లో డాక్టర్ పాత్రలో మెరిసింది. ఇప్పుడా బ్యూటీకి ఏకంగా హీరోయిన్ ఛాన్స్ ఇస్తున్నాడు. సినిమా ఇంకా మొదలు కాకుండానే ముగ్గురు భామలు అప్పుడే రేసులో కనిపిస్తున్నారు. మొదలైన తర్వాత ఇంకా చాలా మంది బ్యూటీలు యాడ్ అయ్యే అవకాశం ఉంది. అట్లీ సినిమా అంటే తెరంగా రంగుల మయం కావాలి. గాళ్స్ గ్యాంగ్ తో రచ్చ జరిగాలి. వాళ్ల సౌండింగ్ తోనే థియేటర్లు దద్దరిల్లిపోవాలి అన్నది అట్లీ ఫిలాసఫీ. అందుకే తన ప్రతీ సినిమాలో అమ్మాయిలు ఎక్కువగా ఉండేలా చూస్తాడు. ఆ పాత్రలు సినిమాలో చాలా బలంగా తెరపై కనిపిస్తాయి. ఇందులో వరుణ్ పోలీస్ ఆఫీసర్ పాత్ర పోషిస్తున్నాడు..ఆయన భార్య పాత్రలో కీర్తి సురేష్ నటిస్తుంది. వీడీ 18 వర్కింగ్ టైటిల్.

# విశాల్ మూవీలో నటిస్తున్న ముగ్గురు స్టార్ డైరెక్టర్స్

మొదటి నుంచి విశాల్ మాస్ యాక్షన్ సినిమాలకు ప్రాధాన్యతనిస్తూ వచ్చాడు. అడపా దడపా లుక్ పరంగా కొన్ని ప్రయోగాలు కూడా చేశాడు. అలా ఆయన ద్విపాత్రాభినయం చేసిన 'మార్క్ ఆంటోని' సినిమా ఇటీవలే ప్రేక్షకులను పలకరించింది. ఇక తన సినిమా హిట్ అయినా .. ఫ్లాప్ అయినా వెంటనే మరో ప్రాజెక్టుపైకి వెళ్లిపోవడం విశాల్ కి అలవాటు.




అలా ఆయన తన 34వ సినిమాకి సంబంధించి రంగంలోకి దిగిపోయాడు. స్టోన్ బెంచ్ - జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ సినిమాకి హరి దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో హరి - విశాల్ కాంబినేషన్లో వచ్చిన 'భరణి' .. 'పూజ' సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. అందువలన ఈ సినిమాపై అందరిలో ఆసక్తి ఉంది.

రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ జోనర్ లో రూపొందుతున్న ఈ సినిమాలో ప్రియా భవాని శంకర్ కథానాయికగా కనిపించ నుంది. ఈ సినిమాలో సముద్రఖని, గౌతమ్ వాసుదేవ మీనన్ ముఖ్యమైన పాత్రలను పోషించనున్నారు. మరో దర్శకుడు కూడా ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపించనున్నాడని అంటున్నారు. దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నాడు.

# పవన్‌పై బోయపాటి వ్యాఖ్యలు



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు రాజకీయాల్లో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. రెండు పడవల ప్రయాణాన్ని పవన్ తనదైన శైలిలో బ్యాలెన్స్ చేస్తున్నారు. తదుపరి ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపే పరమావధిగా ఆయన హార్డ్ వర్క్ చేస్తున్నారు. ఇప్పుడు జనసేనానిపై మాస్ డైరెక్టర్ బోయపాటి కామెంట్ ఫిలింనగర్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇంతకీ పవన్ పై బోయపాటి ఏమని కామెంట్ చేసారు? ఈ వ్యాఖ్యల మీనింగ్ ఏమిటీ? అంటూ అభిమానుల్లో ఆరాలు మొదలయ్యాయి. ఇంతకీ బోయపాటి ఏమన్నారు? అంటే.. "పవన్ కళ్యాణ్ అనే వ్యక్తి ఫిల్టర్ లేని వాడు.. ఎది అనుకుంటే అది చేస్తాడు. ఎక్కడ మంచి ఉంటే అక్కడ నిలబడతాడు. ఎక్కడ నిజాయితీ ఉంటే అక్కడ ఉంటాడు. న్యాయం ఉన్న చోట అడ్డ సుడిగా నిలబడతాడు" అంటూ ప్రశంసలు కురి పించారు. ఒక రకంగా పవనిజం ఫాలోవర్స్‌లో ఉత్సాహం నింపే వ్యాఖ్యలివి. పవన్ వ్యక్తిత్వాన్ని బోయపాటి తనదైన శైలిలో పొగిడేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యల వెనక లాజిక్ ఏమిటి? అంటూ ఫ్యాన్స్ జవాబు కోసం వెతుకుతున్నారు.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. బోయపాటి తెరకెక్కించిన 'స్కంధ' ఫ్లాప్ గా నిలిచిన సంగతి తెలిసిందే. తదుపరి సూర్య కథానాయకుడిగా అతడు ఓ సినిమాని తెరకెక్కించాల్సి ఉంది. దీనిపై తదుపరి అప్ డేట్ రావాల్సి ఉంటుంది. మరోవైపు పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్, ఓజి లాంటి భారీ చిత్రాలతో బిజీగా ఉన్నారు. 2024 ఎన్నికల కోసం పవన్ బిగ్ బ్రేక్ తీసుకుంటారన్న చర్చా ఉంది. ప్రస్తుతానికి పవన్ సినిమాల రిలీజ్ తేదీలపై కన్ఫ్యూజన్ నెలకొంది. లిస్ట్ పెద్దదే ఉంది కానీ..! బోయపాటి శ్రీను మాస్ యాక్షన్ చిత్రాల కారణంగా టాలీవుడ్ లో పాపులర్ అయ్యాడు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో భాగమైన అతడు ఫక్తు కమర్షియల్ యాక్షన్ సినిమాలతో రాణిం చాడు. అయితే రామ్ పోతినేనితో స్కంధ చిత్రం అవాస్తవంగా ఉందని విమర్శలు వచ్చాయి. అయితే ఈ విమ ర్శలతో సంబంధం లేకుండా స్కంద రెండో భాగం కూడా ఉంటుందని ప్రచార మైంది. అయితే దీనిని బోయపాటి ధృవీకరించలేదు. ఇంతలోనే సూర్య కథానాయకుడిగా బోయ పాటి సినిమా సెట్స్ పైకి వెళుతుందని ఫ్యాన్స్ భావిస్తు న్నారు. సరైనోడు లాంటి హిట్ సినిమాని ఇచ్చాడు గనుక అల్లు అర్జున్తో ఓ చిత్రం చేసే అవకాశం ఉందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన తన సినిమా అఖండ సీక్వెల్ తెరకెక్కించేందుకు ఛాయిస్ ఉందని ఇంతకుముందు బోయపాటి శ్రీను తెలిపారు. అయితే ఈ ప్రాజెక్టులేవీ అధికారికంగా కన్ఫామ్ కాలేదు ఇంకా.